క్లుప్తంగా

సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో ఇంటి నంబర్లు

మహబూబాబాద్ : సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో ఇంటి నంబర్లు కేటాయిస్తామని మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ స్థలంలో 2020కి ముందు చేపట్టిన నిర్మాణాల్లో ఉంటున్న వారికి, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వారికి కేవలం ఆస్తి పన్ను వసూలు చేసే నిమిత్తం హోల్డర్ నేమ్ కేటాయిస్తామని పేర్కొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని దంతాలపల్లి, చిన్నగూడూరు, నెల్లికుదురు, గూడూరు, పెద్దవంగర, కేసముద్రం, మరిపెడ, గార్ల, డోర్నకల్, నర్సింహులపేట మండలాల్లో అంగన్‌వాడీల నిరసన కొనసాగింది. దంతాలపల్లి, పెద్దవంగర మండలాల్లో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. నర్సింహులపేటలో వంటావార్పుతో నిరసన తెలిపారు. సమ్మెకు గూడూరు, చిన్నగూడూరులో బీఎస్పీ నాయకులు, నెల్లికుదురులో సీఐటీయూ నాయకులు, పలు చోట్ల నాయకులు సంఘీభావం తెలిపారు.

వైద్యశిబిరం

నర్సింహులపేట : మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 58 మందికి పరీక్షలు చేశారు. ఆరుగురి రక్త నమూనాలు సేకరించారు. మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, ఎంపీఓ సోమ్‌లాల్, సీహెచ్‌ఓ బాలాజీ, ఎంఎల్‌హెచ్‌పీ చందు, అన్వేష్, ఏఎన్‌ఎం ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు ఉత్తమ సైన్స్ టీచర్ అవార్డు

కేసముద్రం: హైదరాబాద్‌లో టెక్ మహేంద్ర సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కొడిపాక రమేష్‌కు మంగళవారం ఉత్తమ సైన్స్ టీచర్ అవార్డు అందజేశారు. గతేడాది టెక్ మహేంద్ర సైన్స్ ఆకాడమీలో రాష్ట్ర స్థాయిలో ప్రాథమిక పాఠశాలల్లో సైన్స్ బోధించే 61 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత పాఠశాలల్లో సైన్స్ కిట్స్ ఉపయోగించి విద్యార్థులకు బోధించి ప్రతిభ కనబర్చిన వారిలో రాష్ట్రవ్యాప్తంగా 18 మంది సైన్స్ టీచర్లను గుర్తించారు. ఈ మేరకు అవార్డును అందుకున్నట్లు హెచ్‌ఎం రమేష్ తెలిపారు.

మందుల కొరత తీర్చాలి

గార్ల : స్థానిక సీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు కోట ఉత్తరయ్య వైద్యశాఖ జిల్లా అధికారులను కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడారు. సీహెచ్‌సీలో ఓపీ 250 దాటుతుండగా కనీసం సెలైన్ బాటిల్ ఎక్కించే కిట్స్ కూడా లేవన్నారు. షుగర్ పేషెంట్లకు ఇచ్చేందుకు ఇన్సులిన్ నెల రోజులుగా లేకపోవడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

ఇన్వర్టర్ అందజేత

కేసముద్రం : మండలంలోని కల్వల గ్రామానికి చెందిన చీకటి విగ్నేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం అతడి జయంతి సందర్భంగా అతడి స్నేహితులు జిల్లా కేంద్రంలోని బాలల సదనానికి రూ.20 వేల విలువైన ఇన్వర్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు బృందాధర్‌రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ నాగవాణి, విగ్నేష్ స్నేహితులు తొనుపునూరి సాయిక్రిష్ణ, మనీష్‌రెడ్డి, కూన శ్రీనివాస్, చిత్తనూరి శివ, సన్నీ, సాయివిష్ణు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

కేసముద్రం : మండలంలోని కల్వల జెడ్పీ సెకండరీ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సంతోష్, చరణ్, సింధూ, సాయిచరణ్, హరిణి, సాయిశా, అశ్విని, శైలజ, బన్నీ, పృధ్వీలను జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవగా పాఠశాలలో సర్పంచ్ గంట సంజీవరెడ్డి, హెచ్‌ఎం చీకటి వెంకట్రాంనర్సయ్య, ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ జ్యోతి, టీచర్లు రోజారాణి, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, భిక్షపతి, ఏకాంబ్రం, రాజేంద్రాచారి, వెంకటేశ్వర్లు, రాము, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

బయ్యారం : బయ్యారానికి చెందిన ఏ.రమేష్, బి.హేమంత్ గ్రామశివారులోని బెల్ట్‌షాపు వద్ద సోమవారం రాత్రి ఉండగా అక్కడే ఉన్న ముగ్గురు మైనర్లలో ఒకరు సిగరేట్ తాగి హేమంత్ ముఖంపై పొగ ఊదాడు. దీంతో హేమంత్ ఆ మైనర్‌ను మందలించగా వెంట తెచ్చుకున్న సేవింగ్ బ్లేడుతో గాయపర్చాడు. అడ్డుపోయిన హేమంత్ స్నేహితుడు రమేష్‌ను సైతం బ్లేడుతో గాయపర్చాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

దస్ లక్షణ్ పర్వ్ వేడుకలు ప్రారంభం

డోర్నకల్ : జైన మతస్తులు దస్ లక్షణ్ పర్వ్ వేడుకలు స్థానిక ఆదినాథ్ భగవాన్ మందిర్‌లో మంగళవారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున జైనమతానికి చెందిన మహిళలు, పురుషులు సాంప్రదాయ దుస్తులతో ఆలయానికి వచ్చి ఆదినాథ్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జైన్‌మందిర్‌లో పూజలు నిర్వహించారు.

మరిపెడ : రామాలయంలో గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు



మహబూబాబాద్: 19వ వార్డులో పూజ చేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు



మహబూబాబాద్: తన క్యాంపు కార్యాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు



కొలువు దీరిన గణనాథులు

జిల్లావ్యాప్తంగా సోమవారం గణనాథులు కొలువు దీరారు. నిర్వాహకులు మండపాలు ఏర్పాటు చేశారు. డీజే, డప్పుచప్పుళ్ల నడుమ వినాయకుడి విగ్రహాన్ని తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఎమ్మెల్యేలు శంకర్‌నాయక, రెడ్యానాయక్, ఇతర రాజకీయ నాయకులు గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



డోర్నకల్‌లో రాయల్ యూత్ ఆధ్వర్యంలో..



కురవి : మట్టి గణపతిని పూజిస్తున్న భక్తులు



గూడూరు: శ్రీలక్ష్మీనారాయణస్వామి గుడిలో..



కేసముద్రంలో..



బయ్యారంలో..

గురుకులాల్లో వసతులు కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుతున్న గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని జెడ్పీటీసీ లాలావత్ ప్రియాంక కోరారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన ఆరో స్థాయి సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి జిల్లా అధికారులు సహకరించాలని కోరారు. పౌష్టికాహారం, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీటి, ఇతర సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, అధికారులు ఎర్రయ్య, బాలరాజు, శ్రీనివాస్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ ప్రియాంక

గొర్రెల పంపిణీలో జోక్యం తగదు

బయ్యారం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీలో అధికార పార్టీ నాయకుల జోక్యం తగదని జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూదిమెట్ల మోహన్‌రావు అన్నారు. మండలంలోని ఇర్సులాపురంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొర్రెల కోసం డీడీ కట్టిన వారికి కాకుండా అధికార పార్టీ కార్యకర్తలకే ఎమ్మెల్యేలు గొర్రెలు పంపిణీ చేయడం దారుణమన్నారు. సమావేశంలో నాయకులు శ్రీను, అశోక్, ప్రశాంత్, వీరసోములు, వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రెండో, మూడో వార్డులకు చెందిన సుమారు 30 కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, మందుల రఘు తదితరులు పాల్గొన్నారు.

కోట్యాతండాకు చెందిన పలువురు

మరిపెడ రూరల్ : మండలంలోని కోట్యాతండాకు చెందిన పలువురు యువకులు ఎల్లంపేటలోని కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ నాయకుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రవిచంద్ర మాట్లాడారు. యువత రాజకీయాల్లో కీయాశీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తేజావత్ శంకర్, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

సీపీఎం నుంచి..

కురవి : మండలంలోని రాజోలుకు చెందిన సీపీఎం కార్యకర్తలు నల్ల భాస్కర్, నల్ల సుధాకర్, నల్ల భిక్షం ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లాలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకుడు ఈడిగపల్లి వీరేందర్, సర్పంచ్ షేక్ మస్తాన్, మార్కెట్ డైరెక్టర్ కలకోట రాము, అంబటి విష్ణువర్ధన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

‘ప్రధాని చొరవతోనే మహిళా బిల్లు’

డోర్నకల్/దంతాలపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ చొరవతోనే పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారని బీజేపీ అనుబంధ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గుగులోతు దేవిక తెలిపారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్, దంతాలపల్లి మండల కేంద్రాల్లో ప్రధాని మోదీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు.

ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో సంబురాలు

నెహ్రూసెంటర్ : జిల్లా కేంద్రంలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి మాట్లాడారు. పోరాటాల ఫలితంగానే మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిందన్నారు.

‘రానున్న ఎన్నికల్లో గెలుపు తథ్యం’

కేసముద్రం : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంధసిరి శ్రావణ్ ఆధ్వర్యంలో ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు చిట్ల సంపత్, ఎన్‌ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షుడు సముద్రాల మహేష్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గుగులోతు నరేష్‌లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో యువత పాత్ర క్రియాశీలకమైందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, సత్యానందం, మిట్టగడుపుల యాకుబ్, బీరయ్య, చరణ్, రమేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

తొర్రూరు : పదవుల కేటాయింపులో బీసీ నాయకులకు ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ అనుబంధ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు మేరుగు మల్లేశం కోరారు. డివిజన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రెడ్డి కులస్తులకే ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. పార్టీలోని సీనియర్లను, బీసీ నేతలను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీ మండల అధ్యక్షునిగా వ్యవహరించి బీఆర్‌ఎస్‌లో చేరిన జక్కుల రాంరెడ్డి స్థానంలో బీసీకి చెందిన సదాకర్‌ను నియమించాలని కోరారు. సమావేశంలో నాయకులు అలువాల సోమయ్య, కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, ప్రతికంఠం దేవేందర్‌రాజు, మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

● కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్

గూడూరు : కాంగ్రెస్‌తోనే ప్రజలకు సుపరిపాలన అందిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ తెలిపారు. సీఎం కేసీఆర్‌ను తెలంగాణకు పట్టిన చీడ పురుగులా ఆయన అభివర్ణించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ గ్యారంటీ కార్డు వాల్ పోస్టర్లను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని చెప్పారు. సీఎం కేసీఆర్ మోసపూరితంగా అధికారంలోకి వచ్చి స్వార్థ పాలన సాగిస్తూ ప్రజాధనాన్ని కుటుంబ సభ్యులకు దోచిపెడుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలయ్యాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజాసంక్షేమానికి ప్రకటించిన గ్యారెంటీ కార్డులోని అన్ని అంశాలనూ అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, బాలూనాయక్, ఎలమందల శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బలరాంనాయక్, నాయకులు

‘గ్యారంటీ’ హామీల అమలు ఖాయం

● నియోజకవర్గ నేత మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తే గ్యారంటీ కార్డు హామీలను వెంటనే అమలు చేయడం ఖాయమని నియోజకవర్గ నేత డాక్టర్ మురళీ నాయక్ తెలిపారు. మండలంలోని బోడగుట్ట తండా, లక్ష్మతండా గ్రామాల్లో మంగళవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డు హామీలను వివరించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ హామీలను విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. పార్టీ అధికారంలోకి రాగానే గ్యారంటీ హామీలు అమల్లోకి వస్తాయని భరోసా కల్పించారు. మహిళకు ప్రతి నెలా రూ.2,500లు నగదు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500 బోనస్, తదితరాలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఎంపీటీసీ భూక్య రాంచందర్, సోమ్లాతండా సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్, పర్వతగిరి ఉపసర్పంచ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న మురళీనాయక్

‘కాంగ్రెస్ గ్యారంటీ స్కీంలతో అధోగతి’

తొర్రూరు : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు అన్ని రకాల పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని గ్యారంటీ స్కీములు ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, రాయిశెట్టి వెంకన్న, హపావత్ సురేష్, యాకూబ్, యాకయ్య, రాజు, మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరిప్రసాద్, శ్రీనివాస్

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా జైల్‌సింగ్



కురవి : కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ సీరోలు మండల అధ్యక్షుడిగా రేకులతండాకు చెందిన తేజావత్ జైల్‌సింగ్‌ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్ అందచేశారు.

గ్రామ కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు ఉపేందర్

పెద్దవంగర : మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దంతాలపల్లి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా బొల్లు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బాషబోయిన యాకయ్య, కోశాధికారిగా జాటోతు చందర్, తుర్క ప్రభాకర్, భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా దంతాలపల్లి సోమనర్సయ్య, ఎల్లయ్య, మద్దెల వెంకటసోములు, అంగోతు లచ్చిరాం, మేకల రమేష్, బీసీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ముత్తినేని సోమేశ్వర్, ఎస్టీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా చందర్, మైనార్టీ సెల్‌కు రంజాన్ నియమితులయ్యారు.

గూడూరు : మండలంలోని తీగలవేణి, గోవిందాపురం, లక్ష్మీపురం, పాటిమీదితండ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక కమిటీలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. తీగలవేణికి అధ్యక్షుడుగా దారావత్ హేమ్లానాయక్, ఉపాధ్యక్షుడుగా గడ్డం బాబు, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, యువజన గ్రామ అధ్యక్షుడుగా గుగులోతు రవికుమార్, గోవిందాపురానికి అధ్యక్షుడుగా బానోతు భగవాన్, ఉపాధ్యక్షుడుగా కట్రోజు వేణుగోపాలచారి, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, లక్ష్మీపురానికి అధ్యక్షుడిగా వాంకుడోతు నవీన్, ఉపాధ్యక్షుడుగా బానోతు హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు కిషన్, యూత్ అధ్యక్షుడుగా అజ్మీర అజయ్, పాటిమీదితండాకు అధ్యక్షుడుగా బానోతు వాగ్యా, ఉపాధ్యక్షుడుగా బాదావత్ కాలియా, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు నరసింహా ఎన్నికైనట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి రూ.50 వేల సాయం

కేసముద్రం : ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సంగెం శ్యాం ఇటీవల మృతి చెందగా అతడి టెన్త్ బ్యాచ్ నాటి స్నేహితులు అతడి కుటుంబానికి రూ.50 వేల సాయం అందించారు. శ్యాం కూతురు వైష్ణవి పేరుతో పోస్టాఫీస్‌లో డబ్బు డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడి..

డోర్నకల్ : మండలంలోని ఉయ్యాలవాడకు చెందిన ఎం.ఉపేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రామణ రూ.10 వేల సాయం అందించారు.

చింతగూడెంలో..

గంగారం : మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన ముడిగా సమ్మక్క ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి శ్రీకోదండ రామాలయ కమిటీ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.10 వేల సాయం అందించారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కూల్చిన చోటే భవనాన్ని నిర్మించాలి

డోర్నకల్ : కూరగాయల మార్కెట్ పక్కన కూల్చిన ప్రదేశంలోనే హరిజన సామూహిక భవనాన్ని నిర్మించాలని ఎస్సీ కమ్యూనిటి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకు కృష్ణారావు కోరారు. మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020లో ఆ భవనాన్ని కూల్చివేయగా తాము 2021లో మానవ హక్కుల సంఘం కోర్టులో కేసు పెట్టినట్లు తెలిపారు. తాము కేసు ఉపసంహరించుకున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు.

విద్యార్థుల ర్యాలీ

బయ్యారం : పరిసరాల శుభ్రతపై 15 రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా మండల కేంద్రంలో మంగళవారం విద్యార్థుల ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

కేసముద్రం : పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండలంలోని బోడమంచ్యాతండా జీపీలో చోటు చేసుకుంది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. తండాకు చెందిన బానోత్ హుస్సేన్ (38) కుటుంబ కలహాలతో ఈనెల 12న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అతన్ని కుటుంబ సభ్యులు మానుకోటలోని ఓ ఆస్పత్రిలో చేర్పగా పరిస్థితి విషమించి 17న మృతి చెందాడు. మృతుడి తల్లి లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు సోమవారం నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కేసముద్రం : మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో 14 మంది సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు పీఆర్టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గార్ల : మండలంలోని సీతంపేటలో రూ.3.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ శివాజీ చౌహాన్ ప్రారంభించారు.

నర్సింహులపేట : మండల కేంద్రంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ భూక్య సంగీత మంగళవారం ప్రారంభించి మాట్లాడారు.

టీబీపై అవగాహన

డోర్నకల్ : స్థానిక జెడ్పీ స్కూల్ సెంటర్‌లో టీబీ వ్యాధిపై స్థానికులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం పద్మాబాయి మాట్లాడారు. వారం రోజుల పాటు జ్వరం, దగ్గు, నిమ్ము ఉంటే పీహెచ్‌సీలో తెమడ పరీక్ష చేయించుకోవాలని కోరారు.

హెచ్‌ఎంల చేరిక

కురవి : సీరోలు మండలంలోని కొత్తూరు (సీ) జెడ్పీ హైస్కూల్‌కు బదిలీపై వచ్చిన హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్ మంగళవారం విధుల్లో చేరారు. చింతపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇద్దరినీ కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గుగులోత్ కిషన్‌నాయక్ సన్మానించారు.

బీఆర్‌ఎస్ నేతను కలిసిన ఎమ్మెల్యే

మరిపెడ రూరల్ : బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డిని, ఆయన తనయుడు పురుషోత్తమాయగూడెం సర్పంచ్ అభినవ్‌రెడ్డిలను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమవారం పురుషోత్తమాయగూడెంలో కలిశారు. వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

‘ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి’

కురవి : డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ తోట లాలయ్య తెలిపారు. మండలంలోని కందికొండలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీ రోడ్ల నిర్మాణాలతో గ్రామాలు బాగుపడుతున్నాయని తెలిపారు.

గుమ్చీ దహనం.. రూ.లక్ష ఆస్తి నష్టం

మరిపెడ రూరల్ : మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన ముదుసు లక్ష్మి–రాములుకు చెందిన గుమ్చీ కాలిపోయి రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. కొద్ది రోజులుగా షాపునకు తాళం వేసి ఉంచగా గుమ్చీని ఆనుకుని ఉన్న గుడిసెకు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం నిప్పంటించారు. దీంతో గుమ్చీలోకి మంటల వ్యాపించి సామగ్రి పూర్తిగా కాలిపోయి రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

‘చంద్రబాబును విడుదల చేయాలి’

మహబూబాబాద్ : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని ఆ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించగా రాంచందర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, సునీత, రాము, లక్ష్మణ్‌రావు, సైదులు పాల్గొన్నారు.